మనం
కడప | అన్నమయ్య

## అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా 'అంగన్వాడి ఉత్సవం'



వివరాలు 5లో





# ప్రజాదర్బార్‌లో ఫిర్యాదు.. గంటల్లోనే పరిష్కారం!

**జగన్ మోహన్ రాజు ఆదేశాలతో రంగంలోకి దొంతం శివప్రసాద్**

**సొంత ఖర్చుతో కూరగాయల మార్కెట్ పరిసరాల ప్రక్షాళన**

మనం ప్రతినిధి రాజంపేట సెప్టెంబర్ 25
రాజంపేట నియోజకవర్గ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా స్థానిక కూరగాయల మార్కెట్ వ్యాపారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ గోడును వెళ్లబోసుకున్నారు. మార్కెట్ ప్రాంగణం లో పారిశుద్ధ్యం పూర్తిగా క్షీణించి, ఎక్కడికక్కడ చెత్తాచెదారం గుట్టలుగా పేరుకుపోయిందని తెలిపారు. దీంతో తీవ్ర దుర్వాసన వెదజల్లుతూ వ్యాపారులు, వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, సమస్యను వెంటనే పరిష్కరించాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన చమర్తి జగన్ మోహన్‌రాజు వ్యాపారుల సమస్యను విన్న వెంటనే నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తక్షణమే స్పందిం చారు. ప్రజారోగ్యంతో ముడిపడి ఉన్న పారిశుద్ధ్య సమస్యల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం తగదని స్పష్టం చేశారు. మార్కెట్ పరిసరాలను యుద్ధప్రాతిపదికన శుభ్రం చేయించి వ్యాపారులకు, ప్రజలకు




ఊరట కల్పించాలని రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి దొంతం శివప్రసాద్ గారికి దిశానిర్దేశం చేశారు. సొంత నిధులతో రంగంలోకి దిగిన దొంతం శివప్రసాద్ నాయకుడి ఆదేశాలు అందిన వెంటనే దొంతం శివప్రసాద్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా కార్యాచరణ ప్రారంభించారు. అధికారిక నిధుల కోసం ఎదురుచూడకుండా, ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా భావించి తన సొంత ఖర్చుతో జేసీబీలు, ట్రాక్టర్లను సమకూర్చారు. కూరగాయల మార్కెట్ తో పాటు పరిసర ప్రాంతాల్లోని చెత్తాచెదారాన్ని పూర్తిగా తొలగించి, ప్రాంగణాన్ని పరిశుభ్రంగా మార్చే పనులను దగ్గరుండి పర్యవేక్షించారు.

తీరిన ఇబ్బందులు – వ్యాపారుల హర్షాతిరేకాలు: ఫిర్యాదు చేసిన కొద్ది గంటల్లోనే మార్కెట్ ప్రాంగణం పరిశుభ్రంగా మారడంతో స్థానిక వ్యాపారులు, ప్రజలు ఆశ్చర్యంతో పాటు హర్షం వ్యక్తం చేశారు. ప్రజాదర్బార్‌లో సమస్య విన్న వెంటనే పరిష్కార మార్గం చూపిన నాయకుడు చమర్తి జగన్ మోహన్ రాజు గారికి, సొంత నిధులతో పనులు పూర్తి చేయించి ప్రజల మన్ననలు పొందిన శ్రీ దొంతం శివప్రసాద్ గారికి వ్యాపారస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

?పాల్గొన్న టీడీపీ శ్రేణులు, స్థానికులు: ఈ పరిశుభ్రతా కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, కూటమి శ్రేణులు మరియు మార్కెట్ వ్యాపారస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజల సమస్యల పట్ల నాయకులు చూపిన చిత్తశుద్ధి, శ్రద్ధ స్థానికంగా సర్వత్రా ప్రశంసలు అందుకుంటోంది.

# జెడ్పీ ప్రత్యేకాధికారిగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**జెడ్పీ పాలకవర్గం పదవీకాలం ముగియడంతో ప్రారంభమైన ప్రత్యేకాధికారుల పాలన**

**అన్ని మండలాలకు ప్రత్యేక అధికారుల నియామకం**



కడప, సెప్టెంబర్ 25 మనం న్యూస్
వైఎస్ఆర్ కడప జిల్లా పరిషత్ పాలకవర్గం పదవీకాలం ఇటీవల ముగిసిన నేపథ్యంలో, జిల్లా పరిషత్ ప్రత్యేకాధికారిగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల మేరకు జిల్లా పరిషత్‌లకు ప్రత్యేకాధికారులను నియమించగా, కడప జెడ్పీ ప్రత్యేకాధికారిగా జిల్లా కలెక్టర్ బాధ్యతలు చేపట్టారు. జిల్లా పరిషత్ కార్యాలయానికి చేరుకున్న కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరికి జెడ్పీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సుబ్రహ్మణ్యం, అధికారులు, ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఈఓ పుష్ప గుచ్ఛం అందించి కలెక్టర్‌కు అభినందనలు తెలిపారు. అనంతరం జెడ్పీ ప్రత్యేకాధికారిగా బాధ్యతలు చేపట్టిన డా. శ్రీధర్ చెరుకూరి.. జిల్లా పరిషత్ కు సంబంధించి పలు అంశాలపై జెడ్పి సీఈఓ తో చర్చించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేం దుకు అన్ని రకాల చర్యలను ప్రణాళిక ప్రకారం చేపట్టాలని, ప్రతి ఒక్కరూ ఎన్నికల విధులను పారదర్శకంగా నిర్వహించేందుకు బాధ్యతగా పనిచేయాలని.. ఎన్నికల విధులకు కేటాయించిన సిబ్బందికి జిల్లా కలెక్టర్, జెడ్పి ప్రత్యేక అధికారి డా. శ్రీధర్ చెరుకూరి సూచి ంచారు. రాష్ట్ర వ్యాప్తంగా జడ్పీ చైర్‌పర్సన్లు, వైస్ చైర్‌పర్సన్లు, ఎన్నికైన సభ్యుల పదవీ కాలం సెప్టెంబర్ 24తో ముగియడంతో, సెప్టెంబర్ 25 నుంచి ప్రభుత్వం ఆయా జిల్లాల కలెక్టర్లను జడ్పీలకు ప్రత్యేకాధికారు లుగా నియమించింది. కొత్త పాలకవర్గం ఏర్పడే వరకు జెడ్పీ పరిపాలన ప్రత్యేకాధికారి పర్యవేక్షణలో కొనసాగనుంది.



అదే సమ యంలో ఎంపీపీల పదవీకాలం కూడా ముగి యడంతో వారి స్థానంలో అన్ని మండలాలకు ప్రత్యేక అధికారులను కూడా నియమించడం జరిగింది.



# మంత్రి సవితమ్మ నేటి పర్యటనను విజయవంతం చేయండి

**చమర్తి జగన్ మోహన్ రాజు పిలుపు**

మనం ప్రతినిధి రాజంపేట, సెప్టెంబర్ 25
రాష్ట్ర బీసీ సంక్షేమం, చేనేత జౌళి శాఖ , వైఎస్సార్ కడప జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సవితమ్మ జిల్లా పర్యటనను పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా విజయవంతం చేయాలని టీడీపీ రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పిలుపునిచ్చారు. సిద్ధవటం మండలం, భాకరాపేట 11వ బెటాలియన్ ప్రాంగణంలో శనివారం ఉదయం 7 గంటలకు నిర్వహించనున్న పోలీసుల దీక్షాంత్ పరేడ్ ముగింపు వేడుకలకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఆమెకు ఘన స్వాగతం పలికేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.

ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని కూటమి ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా నేతలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని చమర్తి జగన్ మోహన్ రాజు కోరారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు మద్దతుగా పార్టీ శ్రేణులంతా ఉదయం 7 గంటలకే సిద్ధవటం భాకరాపేట పోలీస్ బెటాలియన్ వద్దకు చేరుకొని, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్ర చైర్మన్ కె కె చౌదరి ఆధ్వర్యంలో "ఏ.పి సిఎం చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసిన కోడూరు టిడిపి సీనియర్ నేతలు





ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కోరడం జరిగింది

కోడూరు సెప్టెంబర్ 25(మనం న్యూస్)
నిన్నటిరోజున అమరావతి ఏపీ సెక్రటేరియట్ లోని సిఎం ఆఫీసు నందు రైల్వేకోడూరు సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కోడూరు మండలం, ఓబనపల్లి పంచాయతీ, భయనపల్లి నుంచి మాజీ సర్పంచ్ గడికోట సుబ్బరాయుడు నాయుడు ఓబులవారిపల్లి మండలం, బీపీ రాచపల్లి మాజీ సర్పంచ్ కీర్తిపాటి విజయభాస్కర్ రాజు చిట్వేలి మండలం, నగిరిపాడు పంచాయతీ, వెంకట్రాజు పల్లి నుంచి కొండా వెంకటేశ్వర్లు రాయల్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు గారిని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కె కె చౌదరి గారితో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి వారి గ్రామ పంచాయతీల అభివృద్ధికి సహకరిం చాలని



# మా స్థలం పై అసత్య ప్రచారాలు తగవు

**మాకు ఆధారాలు ఉన్న స్థలాన్నే మేము శుభ్రం చేసుకున్నాం - మా పార్టీకి చెందిన నాయకులపై దృపచారం చేయడం తప్పు**

**మాపై చేసిన ప్రచారాలకు పరువునష్టం దావా వేస్తాం - మట్లి సహకార సొసైటీ చైర్మన్ అప్పలనేని నాగరాజ నాయుడు**



రాయచోటి/ వీరబల్లి, మనం న్యూస్ సెప్టెంబర్ 25: మా స్థలానికి సంబంధించి అన్ని ఆధారాలు మా వద్ద ఉన్నాయి. ఆ స్థలాన్ని మేము ఇటీవల శుభ్రం చేసుకున్నాం. కానీ స్థలం మాది అని మా గ్రామానికి చెందిన తాండ్ర స్వామికొండ , ఆయన భార్య కళావతి ఇద్దరూ కొందరు వైసీపీకి చెందిన కార్యకర్తల ప్రోద్బలంతో ప్రతి రోజు దుష్ప్రచారం చేస్తున్నారు. వీడియోలు తీసి వైసీపీకి చెందిన వారి సహకారంతో సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తుండడం మాకు మనో వేదనను కలిగిస్తోంది. అందులో మా పార్టీకి చెందిన నాయకుల పేర్లు కూడా వాడుకుంటూ దుష్ప్రచారాలు చేస్తున్నారు. దీనిపై మేము పరువునష్టం దావా వేస్తాం...అని మట్లి సహకార సొసైటీ చైర్మన్ అప్పలనేని నాగరాజ నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం రాయచోటి పట్టణంలో నేతాజీ కూడలి సమీపంలో అదే గ్రామానికి చెందిన గుదె వెంకట్రామ్ ప్రసాద్, యద్దలపల్లి నంద కుమార్, సంతోష్, మరి కొందరితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా నాగరాజ నాయుడు మాట్లాడుతూ మా స్వగ్రామం వీరబల్లి మండలం మట్లి పెద్దూరులో నంబా నాగభూషణం, నంబా నగేష్ లకు చెందిన స్థలాన్ని వారి దగ్గర మా తండ్రి వెంకటసుబ్బయ్య 2002 సంవత్సరంలో కొన్నారు. అప్పటి నుంచి స్థలం మా అధీనంలోనే ఉన్నది. ఇటీవల మా అన్నదమ్ములం మాకు చెందిన ఆస్తిని బాగా పరిష్కారాలు చేసుకోవాలని నిర్ణయించి పెద్ద మనుషుల సమక్షంలో స్థలాన్ని మాతమ్ముడు అప్పలనేని నాగార్జున కు నేను ఈ నెల 11 వ తేదీన రాయచోటి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించాను. కానీ మా ఊరికి చెందిన తాండ్ర స్వామికొండ కుటుంబ సభ్యులు భూ వివాదం కారణంగా వారికి చెందిన ఆస్తులను కొన్ని ఏళ్లుగా బంజరు పెట్టుకున్నారు. తాండ్ర స్వామికొండ, ఆయన భార్య కళావతి ఇద్దరు గత కొన్ని రోజుల క్రితం మా ఇంటి దగ్గరకు వచ్చి మీ స్థలంలో కొద్ది రోజుకు చెత్త వేసుకుంటాం అని అడిగారు. మానవతా దృక్పథంతో మేము ఆలోచించి కొద్దిరోజులు వేసుకోండి అని చెప్పాము. ఇటీవల మా అన్నదమ్ములం బాగపరిష్కారం చేసుకునే క్రమంలో అక్కడ ఉన్న చెత్త దిబ్బను తీసివేయాలని తెలియజేయగా అలాగే తొలగిస్తాం అని భార్యాభర్తలు ఇద్దరు చెప్పారన్నారు. కానీ మాకు తెలియకుండా తాండ్ర స్వామికొండ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు అని తెలిసి మా స్థలంలో మేము శుభ్రం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

రాజంపేటలో ఒకటే పార్టీ అది తెలుగుదేశం పార్టీ, గ్రూప్ రాజకీయాలు గాని వర్గ రాజకీయాలు గాని మారాష్ట్ర నాయకులు కానీ మా జిల్లా నాయకులు కానీ ప్రోత్సహించరు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పార్టీ చాలా క్రమశిక్షణ గల పార్టీరాజంపేట అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్ రాజు ఆధ్వర్యంలో మేమంతా కలిసికట్టుగా పార్టీ కోసం పని పనిచేస్తాం భూ సమస్యకు పార్టీ ఎటువంటి సంబంధం లేదు కొందరు కావాలని మా నాయకులపై దుష్ప్రచారం చేస్తున్నారు.కానీ కొందరు వైసీపీకి చెందిన కార్యకర్తల ప్రోద్బలంతో మాపై కేసు పెట్టడమే కాకుండా విడియోలు తీయించి సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. అంతే కాకుండా మా పార్టీకి చెందిన నాయకులపై కూడా దుష్ప్రచారాలు చేస్తున్నారని, వారికి ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. మాకు చెందిన స్థలంలో మేము శుభ్రం చేసుకోవడం తప్పా.., మానవతా దృక్పథంతో కొద్ది రోజులు చెత్త వేసుకోండి అని చెప్పడం తప్పా అని అడుగుతున్నానన్నారు. మాపై, మా నాయకులపై తప్పుడు ఆరోపణలు, ప్రచారాలు చేసిన వారిపై పరువునష్టం దావా వేస్తామని తెలిపారు. అధికారులు సమగ్ర విచారణ చేపట్టి మాకు న్యాయం చేయాలని కోరుతున్నానన్నారు.

# రైల్వే కోడూరు నియోజకవర్గంలో 8 మద్యం షాపుల కేటాయింపునకు ఆన్‌లైన్ దరఖాస్తులు

## -సి.ఐ. టి.కె. తులసి-



రైల్వే కోడూరు, సెప్టెంబర్ 25, మనం న్యూస్

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పరిధిలో ఖాళీగా ఉన్న 8 మద్యం షాపుల కేటాయింపునకు సంబంధించి అర్హులైన అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సి.ఐ. టి.కె. తులసి ప్రకటన ద్వారా తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మద్యం పాలసీ ఏ 4 2026-27 ప్రకారం ఈ కేటాయింపుల ప్రక్రియను చేపడుతున్నట్లు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 8 షాపులు ఖాళీగా ఉన్నాయని, వాటిలో రైల్వే కోడూరు లో ఆరు, ఓబులవారిపల్లెలో ఒకటి, చిట్వేలులో ఒక షాపు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఆంధ్రప్రదేశ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారిక పోర్టల్ ౹ాతీశీష్ట్రఱఎఉఱశీఅ ఖఅస ఙుఇఎఱంవ ఐవఙుఖతీఎవత్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు సమర్పించడానికి అక్టోబర్ 1వ తేదీ రాత్రి 12:00 గంటల వరకు గడువు ఉందని, ఆ తర్వాత సమర్పించిన దరఖాస్తులను పరిశీలించబోరని స్పష్టం చేశారు. అందుకున్న దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ అక్టోబర్ 3వ తేదీన జరుగుతుందని సి.ఐ. వివరించారు. పరిశీలన ముగిసిన అనంతరం అర్హత సాధించిన అభ్యర్థుల సమక్షంలో, తిరుపతి జిల్లా కలెక్టర్ నేతృత్వంలో పారదర్శకంగా లాటరీ పద్ధతి ద్వారా ఈ షాపులను కేటాయించడం జరుగుతుందని తెలియజేశారు. దరఖాస్తు నమోదు ప్రక్రియలో గానీ, నిబంధనలలో గానీ ఏవైనా సందేహాలు ఉన్న అభ్యర్థులు స్థానిక రైల్వే కోడూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయాన్ని నేరుగా సంప్రదించి సమాచారం తెలుసుకోవచ్చని సూచించారు.

# రైల్వే కోడూరులో ఘనంగా పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు



రైల్వే కోడూరు, సెప్టెంబర్ 25, మనంన్యూస్: రైల్వే కోడూరు పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏకాత్మ మానవతావాద సిద్ధాంతకర్త, ప్రాతఃస్మరణీయులు శ్రీ పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ గారి జయంతి సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి, అంజలి ఘటించారు. అనంతరం ఆయన దేశానికి చేసిన సేవలను నాయకులు స్మరించుకున్నారు. సమాజంలోని చివరి వ్యక్తికి కూడా అభివృద్ధి ఫలాలు అందాలనే ఆయన ఆశయం, 'అంత్యోదయ' సిద్ధాంతం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని కార్యకర్తలు కొనియాడారు. దేశ సేవ, ప్రజా సేవ మరియు నిస్వార్థ రాజకీయ విలువల కోసం పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ చూపిన మార్గం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని నాయకులు పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంతో పాటు, సమాజ సేవలో ప్రతి కార్యకర్త ముందుండాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు సాయం శ్రీధర్, మండల పదాధికారులు కాళప్పగారి రాము, కుప్పాల కిరణ్, సీనియర్ నాయకులు జయప్రకాష్ నారాయణ వర్మ, వాకచర్ల సుబ్బారావు, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి కుప్పాల జ్యోతి, యువ మోర్చా జిల్లా కార్యదర్శి సాయి ఆచారి, నాయకులు వెంకటసుబ్బయ్య, అందరివాడు సుబ్బారావు, సందీప్, సుమంత్ మరియు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొని పండిత్ దీనదయాళ్ కి నివాళులర్పించారు. అనంతరం పండిత్ దీన దయాల్ జయంతి సందర్భంగా పట్టణంలోని తులసి ఎడ్యుకేషనల్ స్కూల్ నందు వికసిత్ భారత్ 2047 అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది ఈ యొక్క పోటీలలో గెలుపొందిన వారికి నేడు అనగా శనివారం జ్ఞాపకలను అందజేయపడుతుందని బిజెపి మండలాధ్యక్షులు సాయం శ్రీధర్ తెలిపారు.


# గర్భిణీలకు పౌష్టికాహారం పై అవగాహన కార్యక్రమం

ముద్దనూరు, సెప్టెంబర్, 25, మనం న్యూస్: ముద్దనూరు అంగన్వాడి ప్రాజెక్టు పరిధిలోని ఎస్సీ, ఎస్టీ కాలనీ, పలు అంగన్వాడీ కేంద్రాల్లో శుక్రవారం సిడిపిఓ ఓబులమ్మ ఆధ్వర్యంలో అంగన్వాడీ మాసోత్సవాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పిల్లలు, తల్లులు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పౌష్టికాహారం ప్రాధాన్యతపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. వైవిధ్యభరితమైన ఆహారాన్ని తీసుకోవాలని, చిరుధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లను ఆహారంలో ఎక్కువగా చేర్చుకోవాలని అంగన్వాడీ కేంద్రం పరిధిలోని సిబ్బందికి సూచించారు. పోషకాహారం ద్వారా పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు మెరుగవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లక్ష్మీదేవి, అంగన్వాడీ కార్యకర్త నాగమణి, బాలింతలు గర్భిణీ స్త్రీలు పిల్లలు పాల్గొన్నారు.



# రైల్వేకోడూరులో వైభవంగా 'ప్రజాదర్బార్'

## సమస్యల పరిష్కారానికి ముక్కా రూపానంద రెడ్డి హామీ



రైల్వే కోడూరు, సెప్టెంబర్ 25 , మనం న్యూస్

రైల్వే కోడూరు మండలంలోని రాఘవరాజుపురంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్, కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో 'ప్రజా దర్బార్' కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి ప్రజలు, అర్జీదారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ వ్యక్తిగత, ప్రాంతీయ సమస్యలపై వినతులు సమర్పించారు. ప్రతి ఒక్కరి నుంచి వినతిపత్రాలను స్వీకరించిన రూపానంద రెడ్డి వారి సమస్యలను ఓపికగా అడిగి తెలుసుకున్నారు.
కొన్ని తక్షణ సమస్యలపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వేగంగా పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే గ్రామాల్లో నెలకొన్న తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ తదితర మౌలిక వసతుల సమస్యలపై ప్రత్యేక ఆరా తీశారు. ఏ గ్రామానికి ఎలాంటి మౌలిక వసతులు అవసరమో ప్రజలను నేరుగా అడిగి వివరాలు నమోదు చేసుకున్నారు.
ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో గుర్తించి, త్వరితగతిన పరిష్కరించేందుకు శాయశక్తులా కృషి చేస్తాం. గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతాం" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# మాజీ సీఎం వైఎస్ జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నాగిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి



చిట్వేలి సెప్టెంబర్ 25 మనం న్యూస్: తాడేపల్లిలోని వైకాపా కార్యాలయంలో గురువారం మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని వైకాపా రాష్ట్ర నిర్వహణ మండలి సభ్యుడు, రైల్వేకోడూరు మండల అధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజారెడ్డి ఆధ్వర్యంలో చిట్వేలు మండలం తిమ్మాయిపాలెం గ్రామానికి చెందిన వైయస్సార్ సిపి గల్ఫ్ అడ్వైజర్, రెడ్డిస్ అసోసియేషన్ కమిటీ గౌరవ అధ్యక్షులు నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ?పార్టీ బలోపేతానికి మరింత ఉత్సాహంతో పనిచేయాలని, ప్రజల పక్షాన నిలబడి నిరంతరం అందుబాటులో ఉండాలని 2029 లక్ష్యంగా పార్టీ నేతలు కష్టపడాలని వైయస్ జగన్ తెలిపినట్లు నాగిరెడ్డి అన్నారు. అనంతరం రాజంపేట పార్లమెంట్ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని, అలాగే వైఎస్ఆర్సిపి సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని, వైఎస్ఆర్సిపి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. గల్ఫ్ లో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు చేపడుతున్న అభివృద్ధి పనులను, పార్టీ కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడుతున్న విధానాన్ని నాగిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి వారికి వివరించారు. అనంతరం నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని సజ్జల రామకృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తో పాటు ఆయన కుమారుడు నాగిరెడ్డి నిరంజన్, మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గునిశెట్టి రమేష్, సాంబత్తిన నవీన్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడీ ఉత్సవాలను విజయవంతం చేయండి



చిట్వేలి సెప్టెంబర్ 25 మనం న్యూస్: ఈ నెల 25 నుండి అక్టోబర్ 7వతేది వరకు జరిగే అంగన్వాడీ ఉత్సవాలలో భాగంగా కుమ్మర వీధి, మేదర వీధి, చిట్వేలి -1, చిట్వేలి -2, చిట్వేలి -3 అంగన్వాడీ కేంద్రాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అంగన్వాడి ఉత్సవ కార్యక్రమాలు మండలం అంతా నాలుగు విడతలుగా ఒక్కొక్క అంగన్వాడీ కేద్రంలో మూడు రోజులు నిర్వహించడం జరుగుతుందనీ సిడిపిఓ సూపర్వైజర్ వసుంధరమ్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సూపెర్వైజర్ వసుంధరమ్మ మాట్లాడుతూ లబ్ధిదారులకు అంగన్వాడీ కేంద్రం నుండి ఏమేమి అందుతున్నాయి, వాటి యొక్క ప్రయోజనాలు, అంగన్వాడీలలో నిర్వహించే సామాజిక వేడుకలు, ఫ్రీ స్కూల్ కార్యక్రమాలు, అలాగే ప్రతి నెలా పిల్లల బరువులు తీసి వారి యొక్క స్థితిని గురించి తల్లులకు వివరించండం జరుగుతుంది. అలాగే నావచేతన స్క్రీనింగ్ యాప్ ద్వారా పిల్లల వివరాలు నమోదు చేయుట పి.ఎం.ఎం.వివై గురించి వివరించండం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, స్థానిక గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

# రాజంపేట టీడీపీ కార్యాలయంలో 'ప్రజా దర్బార్'

## బాధితుల సమస్యలపై చమర్తి జగన్ మోహన్ రాజు తక్షణ స్పందన





రాజంపేట మనం న్యూస్ సెప్టెంబర్ 25: రాజంపేట: ప్రజల సమస్యల పరిష్కారమే పరమావధిగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాజంపేట తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు స్పష్టం చేశారు. స్థానిక టీడీపీ నియోజకవర్గ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన 'ప్రజా దర్బార్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని పలు మండలాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలు తమ సమస్యలను విన్నవించుకుని అర్జీలు అందజేశారు. దర్బార్‌కు వచ్చిన ప్రతి ఒక్క అర్జీదారుడిని ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను చమర్తి ఓపిగ్గా విన్నారు.

భూ సమస్యలు, పింఛన్లు, తాగునీరు, డ్రైనేజీ తదితర ప్రజా సమస్యలపై వచ్చిన వినతులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం తక్షణ పరిష్కారం సాధ్యమయ్యే అంశాలపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి, బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. మిగిలిన సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా చమర్తి జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ, ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకుని వారికి అండగా నిలవడానికే ప్రజా దర్బార్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి, ప్రతి పౌరుడి సంక్షేమానికి తాము నిరంతరం కట్టుబడి ఉన్నామని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, వివిధ మండలాల బాధ్యులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఆంధ్ర విజ్ఞాన సమ్మేళనానికి విద్వాన్ నాగదాసరి మునికుమార్ ఎంపిక



కడప సెప్టెంబర్ 25 (మనం న్యూస్) విజయవాడలోని భార త ప్రభుత్వం ఉన్నత విద్యా శాఖ పరిధిలోని జాతీయ వాస్తు శిల్ప పరిశోధన సంస్థ అయిన టు వంటి ప్రణాళికలు, వాస్తు కళల కళాశాల, భారత ప్రభు త్వం ఉన్నత విద్యాశాఖ భారతీ య భాషా సమితి ఢిల్లీ వారు ఈనెల 28,29 తేదీలలో సంయు క్తంగా నిర్వహించే 2026 ఆంధ్ర భాషా సమ్మేళనం కార్యక్రమానికి కడపకు చెందిన తాళప త్రగ్రంథ లిపినిపుణులు విద్వాన్ నాగ దాసరి మునికుమార్ ను ఎంపిక చేసినంటూ నిర్వహకుల కమిటీ అకాడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ రాంచనా విశ్వకర్మ నుంచి ఫోన్ కాల్, డిజిటల్ ఆహ్వా నం వచ్చినట్లు ముని కుమార్ తెలిపారు. రెండు రోజులపాటు జరిగేయి కార్యక్ర మంలో శాస్త్ర సాంకేతిక రంగాలలో తెలుగు భాష అనువర్తనం అనే అంశంపై రెండు రోజుల పాటు ఆచార్య లు పరిశోధకులు తెలుగు భాషా అభిమానులతో ప్రత్యేక చర్చ జరుగుతుందన్నారు

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఎన్టీఆర్ సేవా ట్రస్ట్ అండ

## ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున బాధిత కుటుంబానికి 20,వేలు ఆర్థిక సహాయం



చిట్వేలీ సెప్టెంబర్ 25 మనం న్యూస్: చిట్వేలీ టౌన్ స్థానిక శింగనమల వీధికి చెందిన టంగుటూరి మస్తాన్ కుటుంబ సభ్యుల పూరి గుడిసె ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో తీవ్ర ఆస్తి నష్టం సంభవించింది. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబానికి ఎన్టీఆర్ సేవా ట్రస్ట్ తరపున 20,000 వేలు ఆర్థిక సహాయం అందించి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఈ ఆర్థిక సహాయాన్ని చిట్వేలీ మండల ఎన్టీఆర్ సేవా సమితి కమిటీ సభ్యులు లారీ సుబ్బరాయుడు, బాలు రామాంజనేయులు నాయుడు, చిట్వేలీ మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు కాకర్ల నాగార్జున నాయుడు, తుంగ దినేష్, కాకర్ల కోటేశ్వరరావు, తుంగ మధు, తుంగ చందు, అందించారు. అవసరమైన సమయంలో టంగుటూరి మస్తాన్ కుటుంబానికి అండగా నిలిచి, ఆర్థిక సహాయం అందించిన ఎన్టీఆర్ సేవా ట్రస్ట్‌కు మస్తాన్ కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు పగడాల వెంకటేష్, బండారు శివ, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# దరి చేరకుండా.. నులిపురుగులను నలిపేద్దాం

## హాస్టల్ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు.. ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ





చాపాడు, సెప్టెంబర్ 25, మనం న్యూస్: నులిపురుగుల నివారణతో పిల్లలు ఆరోగ్యంగా ఎదగడంతో పాటు రక్తహీనత, పోషకాహార లోపాన్ని నివారించవచ్చని నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పి. ఓబులేసు, చాపాడు ఎంపీడీవో మధుసూదన్ తెలిపారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండలంలోని చిన్న గురువలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాల్లో విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, ఉన్నత విద్యా సంస్థల్లో ప్రభుత్వ, ప్రైవేటు అనే తేడా లేకుండా 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలకు ఆల్బెండజోల్ మాత్రలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. నులిపురుగుల వల్ల రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి తగ్గడం, నీరసం, కడుపునొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు వంటి సమస్యలు ఏర్పడే అవకాశం ఉందన్నారు. అలాగే పిల్లల్లో చదువు, ఆటల్లో ఏకాగ్రత తగ్గడంతో పాటు ఎదుగుదల మందగించే అవకాశం ఉంటుందని తెలిపారు. నులిపురుగుల నివారణ మాత్రలను వైద్య సిబ్బంది సూచించిన విధంగా తీసుకోవాలని సూచించారు. ఎంపీడీవో మధుసూదన్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం చేసిన అనంతరం సుమారు గంట తర్వాత కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.

# 5046 మంది పిల్లలకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ




ముద్దనూరు సెప్టెంబర్ 25 మనం న్యూస్: జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో 5046 మంది పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేసి పిల్లలతో మింగించినట్లు వైద్య అధికారికరిస్మా, శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది పిల్లలకు నులిపురుగుల వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం అన్ని కేంద్రాల్లో పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను వైద్య సిబ్బంది పర్యవేక్షణలో మింగించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అధికారి వై. ప్రసాద్ యాదవ్, సూపర్‌వైజర్లు రామారావు, శివగంగ, జైకుమార్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా 'అంగన్వాడి ఉత్సవం'

– ఆశా దీదీలకు సత్కారం –

రాజంపేట మనం న్యూస్ సెప్టెంబర్ 25: రాజంపేట మండలం కూచివారిపల్లె గ్రామపంచాయతీ పరిధిలోని డిబిఎన్ పల్లె అంగన్వాడీ కేంద్రంలో 'అంగన్వాడి ఉత్సవం' కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గౌరవనీయులు శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఉత్సవంలో ముఖ్య అతిథులుగా రాజంపేట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మేడికొండు రవికుమార్ నాయుడు రాజంపేట సింగిల్ విండో చైర్మన్ ముల్లగూరి సుబ్రమణ్యం నాయుడు పాల్గొన్నారు. గ్రామంలో ప్రజల ఆరోగ్యానికి, గర్భిణీలు, బాలింతల సంరక్షణకు విశేష సేవలందిస్తున్న ఆశా వర్కర్లను (ఆశా దీదీలను) నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. పోషకాహారంపై చర్చ లో భాగంగా చిన్నారుల ఆరోగ్య రక్షణ, వారికి అందించాల్సిన పోషక విలువల ప్రాధాన్యతపై ఈ సందర్భంగా సుదీర్ఘంగా చర్చించారు. గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక అంగన్వాడీ కార్యకర్తలు, ఆయ్యు వర్కర్లు, చిన్నారుల తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్‌లో సమస్యల పరిష్కారం



## ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 25 మనం న్యూస్ : ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజల నుంచి ఎమ్మెల్యే గారు స్వయంగా అర్జీలు స్వీకరించారు. ప్రజలు తమ వ్యక్తిగత సమస్యలతో పాటు గ్రామాల్లో నెలకొన్న తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ సమస్యలను, అలాగే పింఛన్లు, ఇళ్ల స్థలాలు, రెవెన్యూ, భూ వివాదాలు సంక్షేమ పథకాలకు సంబంధించిన వినతులను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. ప్రతి అర్జీని త్వరితగతిన పరిశీలించి సంబంధిత అధికారుల ద్వారా సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ప్రజలకు భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య ఎణూ కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఘంటసాల వెంకటేశ్వర్లు మార్కెట్ కమిటీ ఇంచార్జి ఛైర్మెన్ పట్నం లక్ష్మణ్ కుమార్ శివాలయం చైర్మన్ వంగల నారాయణరెడ్డి మాజీ కౌన్సిలర్ కాకుమాని ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

# 5 మద్యం దుకాణాల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

## ఎక్సైజ్ సీఐ రాజశేఖర్

సిద్దవటం, సెప్టెంబర్ 25 మనం న్యూస్ : సిద్దవటం ఎక్సైజ్ పరిధిలో ఐదు మద్యం దుకాణాల నిర్వహణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ రాజశేఖర్ తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. దరఖాస్తుదారులు ప్రభుత్వం నిర్ణయించిన రుసుమును చెల్లించి ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్ విధానంలోనూ దరఖాస్తులు సమర్పించవచ్చున్నారు. దరఖాస్తుల స్వీకరణకు అక్టోబర్ 1,2026 చివరి తేదీగా ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. పూర్తి వివరాల కోసం సిద్దవటం ఎక్సైజ్ స్టేషన్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు.



# ఘనంగా అంగన్వాడీ మాసోత్సవాలు- ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయకుమారి

పెనగలూరు(సెప్టెంబర్ 25),మనంన్యూస్: అంగన్వాడీ మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం ఎన్ ఆర్ పురం, ఎన్ ఆర్ పురం దళితవాడ, కోడిచెన్నయ్య గారి పల్లి, పల్లంపాడు అంగన్వాడీ కేంద్రాలలో పలు కార్యక్రమాలు నిర్వహించినట్లు ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయకుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాలుగు విడతలుగా ఒక్కొక్క అంగన్వాడీ కేంద్రంలో మూడు రోజులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. లబ్ధిదారులకు అంగన్వాడీ కేంద్రం నుండి లబ్దిదారులకు




వచ్చే వస్తువులు అందుతున్నాయ లేదా అడిగి తెలుసుకున్నారు. వాటి యొక్క ప్రయోజనాలు, అంగన్వాడీలలో నిర్వహించే సామాజిక వేడుకలు, ప్రీ స్కూల్ కార్యక్రమాలు, అలాగే ప్రతి నెలా పిల్లల బరువులు తీసి వారి యొక్క స్థితిని గురించి తల్లులకు వివరించడం జరిగినది. అలాగే స్క్రీనింగ్ యాప్ ద్వారా పిల్లల వివరాలు నమోదు చేయుట గురించి చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు కె.విజయ లక్ష్మమ్మ, చంద్రకళ, శారద, ఉమాదేవి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.